


# బాలగాయకుడు

శ్రీ ముద్దులూరి రామకృష్ణ

సూర్యుడు చీకటి ముసుగు చీల్చుకుంటూ చరచరా బరబరా పైకొస్తున్నాడు నిద్రబద్ధకం నుంచి లోకం మేలుకొంటున్నది తెరిపిడి పడని కళ్లు నలుపుకుంటుంది ఒళ్లు విరుస్తుంది పనికి తయారగుతున్నది యాదాలాపంలో కూలీలు కోడికూత విని మిల్లుకూత అని ఉలిక్కిపడి కుక్కి మంచాలనుండి తేరుకుంటున్నారు ఇంకా లేవనివాళ్ళను ధాం ధూం అని కూకలేస్తూ గదమాయిస్తూ లేపుతున్నాడు కూలిపెద్ద ఉన్నమారాజులు పిల్లలను బడికి పంపడానికి బుజ్జగిస్తూ మెల్లగా లేపుతున్నారు గంజీ అంబలీ తాగి కూలీలు గబగబా ఈడుపుగాళ్లతో పనికి పరుగులెత్తుతున్నారు ప్రొద్దస్తమానం నడుము విరిగేట్లు చేసినా కాలేకడుపుకు గుప్పెడు మెతుకులైనా దొరకక విసగడంతో ఒకళ్లనొకళ్లు వెక్కిరించుకొంటూ చిర్రుబుర్రులాడుకొంటూ తిట్టుకొంటూ యకచకాలాడుకుంటూ పోవడం వారికి రివాజు మిల్లు కుయ్యిమని కూసింది కూలి జనం పనికి లగూ తీస్తున్నారు చీకు చింతలేని బాలబాలికలు పలకా, బలపం, పుస్తకాల సంచి తీసికొని బడికి చదువుకోను ఆడుతూ పాడుతూ పరవళ్లు తొక్కుతూ పోతున్నారు ఎవరిపనిలో వారు మునగానాం తేలానాం ఓపడేళ్ళ బాలుడు మట్టుకు అందరికళ్ళలో బడ్డాడు నల్లగా పీలగా వుంటాడు చింపిరి జుట్టు పొట్ట వెన్నుకు అతుక్కుపోయింది కళ్లు రెండు లోతుకు పీక్కుపోయినవి ఒక చేత్తో చిన్నమాసిపోయిన అతుకుల సంచి వున్నది చిరిగిన మురికి పేలిక మొలకు అడ్డంచుట్టుకొని చిన్న కఱ్ఱ ఒకటి పట్టుకొని తట్టుకుంటూ అడుగులేస్తూ ఏ యావా లేకుండా వాడి దారిని వాడు పోతూవుండేవాడు మా గుమ్మంముందుగా వస్తూపోతూ వుండే పని వాడిని రోజూ చూస్తూనే వున్నాము ఒకనాడయినా మా కొంపకొచ్చి బిచ్చమడుగుతాడేమో పిడికెడు గింజలు వేద్దామనుకుంటాము. వాడెప్పుడూ పొరపాటునైనా ఎవరినీ యాచించిన పాపాన పోలేదు. కఱ్ఱ వేసికొంటూ అక్కడేదో పారేసుకున్నట్టుగా రోజూ మిల్లుకు పొతరలాడుకుంటూ పోతుండేవాడు ఇట్లా రెండు మూడు దీపావళి పండుగలు తిరిగి వచ్చినవి

ఒకనాడు కూలీలంతా గుడ్డిబాలుడిని మట్టిలో కలపడానికి పాడెమీద వేసికొని పోతున్నారు పెద్దతిరణాలగా వుంది జనం వాళ్ల కళ్లనుంచి కన్నీరు కాల్వలై పారింది

ఇదంతా ఏమిటని అడిగితే చెప్పేందుకు వాళ్ళనోళ్లు మాట చెప్పడానికి పెకలకున్నవి కొస్త నిదానించు, చెప్పతానని సైగ చేశాడు, కూలిపెద్ద సుబ్బన్న నా మనసు ఆరాటం ఆ సంగతి కనుక్కొనేదాకా ఆగటం లేదు ఆందోళనతో గుండె దడదడ గడగడ వేగంగా కొట్టుకొంటున్నది కాళ్లు పీక్కుపోతున్నవి నేనూ కాటిదాకా వారి వెంట నడవలేక నడవలేక నడచివెళ్ళా అంత అయింది తిరిగి వచ్చే సత్తువే లేకపోయింది రాలేక రాలేక ఎవరి కొంపలు వారు చేరుకున్నారు నేను ఇదంత మూగబోయి గుడ్లప్పగించి చూస్తున్నా అంతే ఎప్పుడెప్పుడు విందామా అని మనసు కొట్టుకులాడుతున్నది నోరు పెగలక చెప్పలేక చెప్పలేక యేడ్చియేడ్చి ఆపి ఆప బొంగురు పోయిన గొంతుతో మధ్య మధ్య చీదుతూ కళ్ళనీళ్లు తుడుచుకుంటూ చెప్పాడా గాథ

అవలిస్తూ చిటికలువేస్తూ వోపికగా విన్నావా రాలిపోయిన అమాయిక గుడ్డి గాయకుడి కథ మొన్న పోయిన మాయదారి యుద్ధం రాకముందు ఫజుల్ మాతో కలసి కండలు అరిగేటట్లూ పనిచేసేవాగు. మర నడుపుతుండగా ఒకనాడు మిల్లుగోడ కూలి మాతోటివాడు చనిపోయాడు చిల్లిగవ్వ అయినా మిల్లువాళ్లు ఫజుల్ భార్యకు ముదరా ముట్ట జెప్పలేదు నోరూ వాయీ లేనిజనం అడగలేక వూరుకొన్నది అడిగినా ఆలనాపాలనా చేసేదవరు కూలీలలో కట్టడి యేది? ఒక్క తాటిపై నడిపేవారు కరవయ్యారు ఎవరిదారిన వాళ్లు మాడి మాడి రాలిపోవలసిందే ఆ నాటికి వీడు పది దినాలగుడ్డు గుడ్డిగా పుట్టాడు అయో

